కథానిక:

# పరీక్ష

అన్నం కలుపుకొని అట్టే ఓముద్దనోట్లో పెట్టుకొన్నానో లేదో అప్పుడే గుక్క తిప్పకుండా ప్రశ్నలు కురిపిస్తూంది నామీద మా కనకం. 'కూర బావుందా! పప్పు సరిగ్గా వుడికినట్టేనా. కొంచం, ఆవచ్చడి కలుపుకొండి. కమ్మగా వుంటుంది. కొంచం అన్నం పెడ్తాను. వంకాయలు వంకాయలు అని కలరిస్తూవుంటారు యేం కొంచం వంకాయకూర వేసుకుండి-చారు యెలాగుందో యేమో!" యేప్రశ్నకు సమాధానం చెప్పకుండానే తోచినదేదో కలుపుకొని తింటున్నాను.

"మాట్లాడకుండా అంత తొందరగా తింటారెందుకండీ నెమ్మదిగా తినకూడదూ. ఉదయాన ఆఫీసుతొందరలో యే కూరగాయ ఉడకనివ్వరుగూడా! ఇప్పుడైనా నెమ్మదిగా కూర్చొని హాయిగా తినకూడదూ!" అని అందుకుంది మళ్లీ కనకం.

యేదో వుపన్యాసధోరణి- - - - -నాకు తలనొప్పి "కాదు కనకం!" అంటూ ధోరణిని తెంపా. 'నేను నీవద్ద సిగ్గుపడ్తానా! కావలసిన వేవో అడిగివేయించుకొంటాన-కడుపు నాదికమా!"

## శ్రీ ధరణికోట శ్రీనివాసులు

"యేదో మాప్రేమండీ, అలాగా అడిగితే మాత్రం దోషమంటారా!" అని ప్రశ్నార్థకంగా తలవూపింది కనకం.

"అంతప్రేమవుంటే ఓ చొక్కా కుట్టించరాదు కనకం. బలవంతంచేసి యెక్కువ పెడ్తే అజీర్ణంజబ్బు వస్తుంది-"అన్నాను నేను.



"యిప్పుడుమాత్రం జబ్బులకేం తక్కువ
న్నాయా! మీఆరోగ్యం
యిప్పుడు బావుందన్నా
రు. రోజూ అజీర్ణమో
మలబద్ధ
కమో, వుం
టూనే వుం

టుంది. జ్ఞాపకశక్తిలేకపోవడం, పరాకు సరేసరి; ప్రతిరోజూ ఆఫీసుతాళాలు మరచిపోవడం, రెండువస్తువులు బజారునుండి పట్టుకరమ్మంటే అందులోఒకటి మరచిపోవడం మామూలేగా!" అంది కనకం.

"నీకు మహాజ్ఞాపకశక్తివున్నట్టు మాట్లాడతావేం?

మొన్న మజ్జిగబొయ్యమంటే వేడి వేడి చారు చేతిమీదపోసి చంపేశావు గదూ! మజ్జిగ పోస్తూన్నానని నీవు అనుకున్నావు-చూస్తూకూడా మజ్జిగఅనుకొని చెయ్యి చాచాను జాగ్రుదామని నేను, యిద్దరికీ అలాగే అయింది"

'యేమిటో ఓసారి అలాగే అవుతుంది-బుర్ర సరిగ్గా పనిచెయ్యదు".

'అసలు బుర్ర అవసరంలేకుండా చేసుకునేపనలకు మీకే యిలావుంటే, అహోరాత్రాలు బుర్రతో పనిచేసేవాళ్లం మామాటేమిటి?" అన్నాను నేను.

"అదా వచ్చిన చిక్కు!" అంటూ కనకం కిలకిలా నవ్వింది. నేనూ నవ్వాను. ఈ నవ్వులో కుత్తుకపడింది. రెండు మెతుకులు ముక్కులోకి వచ్చాయి. ప్రాణం పోతుందేమో అనిపించింది. అయిదునిమిషాలకు తేలుకున్నాను.

"సారస్వతసభలు రేపటినుండే కనకం-ఎక్స్ప్రెసుకు వెళ్లుతాను తొందరగా వంటింటి పనిముగించుకో— బట్టలు అవీ కుట్టిత్తువుగాని" అన్నాడు చెయ్యి కడుక్కుంటూ-

"పదిగంటలకు కదండీ బండివస్తుంది-యింకా మూడుగంటల టైముంది. మాట్లాడుతూ కూర్చొండి-నేను తొందరగా భోంచేసుకొంటాను - ఒక్కదాన్ని కూర్చొని తినలేను"అంది కనకం.

సరె పీటనుకొంచందూరం గుంజుకొని కూర్చున్నాను ఆ రోజు తన యాజమాన్యంలో యింట్లోజరిగిన ముచ్చట్లన్నీ యాకరుపెట్టూవుంది.

"మంచినీళ్లు అయిపోయినాయండీ— కాస్త యీ చెంబుతీసుకొని బిందెలోంచి ముంచి యిస్తురూ! అని ఘురమాయించింది కనకం.

సరే. ఆపని చేసిపెట్టాను.

"చూడండి—యేమో అనకోక కొత్త ఆగరిబెత్తీసుకొని కొంచం అన్నం వేతురూ—మళ్లీ చెయ్యి కడుక్కోవాలి"

శ్రీహరీ—మళ్లీ లేవాల్సివచ్చింది-ఆపని చేసిపెట్టి అవతలపడడానికి ప్రయత్నించాను.

'అయ్యో! మరచానండీ-వుప్పుచిప్ప అగూట్లోవుంది. కొత్త అందుకుంటారూ వజ్జిగ వేసుకొంటాను' అని మళ్లీ ఓపని పెట్టింది.

భగవంతుడు జ్ఞాపక మిచ్చాడు—లేచి వుప్పుచిప్ప తెచ్చి ముందుపెట్టాను.

"అయ్యో మెత్తని వుప్పు అయిపోయిందండీ. ఈ వెధవరాళ్లను వేసుకోలేను. చూడండి-అగూట్లో రోట్టెలపీటవుంది దానిమీద నాలుగురాళ్లు వేసి మెత్తగా చేసి యిత్తురూ!" అంది కనకం.

ఓహోంయ్—పాకం ముదురుతూంది-భోజనవిషయం కొబట్టి ఆపనేదో చేసి బయట పడ్డా కొంచం ఛలిగాలి వీస్తుంది. వరండాలో పచారుచేస్తూన్నాను. గదిలో పడుకుంటూ వున్నచంటిది, గోమలుకుట్టున్నాయోయేమో తెగని యేడుపు ప్రారంభించింది.

"కొంచం అమ్మాయిని వూరుకొంచండి యిప్పుడే వస్తాను" అంటూ వంటింట్లోంచి యింకోపని చెప్పింది.

ఎత్తుకొని యెంత లాలించినా అమ్మాయి యేడుపు మానడం లేదు.

"నీకో బొమ్మను కొనిస్తానమ్మా రేపు" అన్నాను వూరుకుంటుందేమో అని.

యేడుపు మరీ యెక్కువయింది. "నీకో గాడిదబొమ్మనూ, అన్నయ్యకు ఓ కుక్క, బొమ్మను కొనిస్తాను" అని మళ్లీ లాలించినాను—

అమ్మ రాలేదనో యేమో, యేడుపు యింకా యెక్కువయింది. నరాలు తెగిపోతాయేమో అనిపించింది.

'కాదమ్మా అన్నయ్యకే గాడిదబొమ్మ నీకే కుక్కబొమ్మ-సరేనా' అన్నాను. వట్టియేడుపేగాక కాళ్లుచేతులు కూడా కొట్టుకుంటూ వుంది.

'కనకం నీవేరా—యిహ నేను సముదాయించలేను' అని పిలిచాను కనకాన్ని—

[illegible] వచ్చి అమ్మాయిని చేతుల్లోకి తీసుకొంది - యేడుపుచప్పున ఆగిపోయింది యేదో మందుపెట్టినట్లు - కాదు యేదో దేవతామూర్తి వచ్చి అభయం యిచ్చినట్టు.

ముసిముసినవ్వులు నవ్వుతూ నావైపు చూచింది. కనకం పిల్లలను సముదాయించడం చాతకాదూ అన్నట్టుగా, మొహంపెట్టి. "అవును"అన్నట్టుగా నేనూ మొహం పెట్టాను.

ఆవిడ మొహంలో యేముందో చూడగానే యెంతయేడుపులోవున్నా చప్పున వూరుకుంటారు పిల్లలు...... పిల్లలవరకెందుకూ, ప్రతిరోజు ఎన్నో అవకతవకలు చింతా చీకులకు గురియైనా యింటికివచ్చి కనకాన్ని చూచుకొని నేనే అన్నీ మరచిపోతాను.

'టైం అయింది కనకం' అన్నాను.

'వస్తున్నానండీ. అమ్మాయికి పాలు యిచ్చి బట్టలు కట్టిస్తాను.

'నేనే కట్టుకుంటానులే' అంటూ ఒక్కొక్కటి తెచ్చుకున్నాను.

'బట్టలు మూడురోజులకు సరిపడేటట్టు తీసుకెళ్లండీ' అంది కనకం. "ఛలిగావుంది రగ్గుకూడా పట్టుకెళ్లండీ. ఓకోటుచాలు—ఆనల్లగీతల షర్టు పెట్టుకొండి. అది మీకు చాలా బావుంటుంది — బనీనులు రెండు వుండనివ్వండి..."

"అలాగే" అన్నాను నేను.

"జాగ్రత్త అన్నీ చూసుకోండి—అక్కడికెళ్లి అవస్తపడ్తారు."అని మళ్లీ హెచ్చరించింది. కనకం.

యెందుకైనా మంచిదే అనుకొని మళ్లీ ఓసారి కలియచూచుకొన్నా సామానులన్నీ.

"కొత్త పండ్లపొడి వెంటనుండనివ్వండి. ఓమరచెంబుకూడా తీసుకవెళ్లండి" అంది కనకం.

యింకా నయం.....ఓరెండు గిన్నెలు కొంచెం బియ్యం తీసుకపొమ్మనలేదు.

రాత్రి పదింటికల్లారైలును పట్టుకున్నాను. చిక్కిలిగింతలుపెట్టే ఆఛలిరాత్రంతా ప్రయాణం చేస్తూ మంచిర్యాల చేరుకున్నా. మహాసభలో యేర్పరచిన మా బసకువెళ్లి ధోతికట్టుకుందామని పక్కచుట్టను విప్పా-అసలుధోతులు పెట్టుకోవడం మరచాను. బాగా వెతికిచూస్తే సన్నని రెండుమెత్తల క్రింద పచ్చకమ్మల ఓతెల్లచీర కనబడింది.

పరీక్ష - - - నేను బట్టలు కట్టుకున్నప్పుడే యిలాగ కావాలీ!

యిలాగుంది నా వేషం— - —యిహ మాకనకం అంటుందంటే యెందుకనమా!—

సర్వోత్కృష్టమైన
"కానన్ దేవన్"
టీ మాత్రమే త్రాగండి
Kanan Devan Tea
KANAN DEVAN TEA
Quality Production
చీఫ్ ఏజంటు : కర్నూలు, అనంతపురం, కడప & చిత్తూరు జిల్లాలకు
కె. ఎ. జోషి, అనంతపురం.
టోకు వ్యాపారస్తులకు విశేష సౌలభ్యము
వివరములకు నేడే వ్రాయండి.